


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 30 సెప్టెంబర్ 2024 8 పేజీలు




## రాష్ట్రంలోనే తొలిసారిగా కరీంనగర్‌కు

# ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- అట్టహాసంగా ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం
- జెండా ఊపి ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్





**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్ కు కేటాయించినందుకు ఆర్టీసీ యాజమాన్యానికి రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధన్యవాదాలు తెలియజేశారు.కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. కరీంనగర్-హైదరాబాద్ (జేబీఎస్) మార్గంలో తిరిగే 35 బస్సులను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి (మిగతా 2లో)

## కలెక్టర్ ఆదేశాలు

# బేఖాతరు..?

- నిలిచిపోయిన తాత్కాలిక మట్టి రోడ్డు పనులు

సూర్య గంభీరావుపేట

- కలెక్టర్ 5 రోజుల్లో తాత్కాలిక రోడ్డు వేయాలని ఆదేశించిన... పనుల్లో జాప్యం...!
- గంభీరావుపేట -లింగన్నపేట రాకపోకలు బంద్
- దూర భారంతో ప్రయాణికులకు తప్పని తిప్పలు



## శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబవుతున్న

# శ్రీ మహాశక్తి దేవాలయం



- అక్టోబర్ 3 నుండి 12 వరకు జరగనున్న నవరాత్రోత్సవాలు
- ఇప్పటికే ప్రారంభమైన భవానీ దీక్షలు
- 9 తేదీన పల్లకి సేవ, 10న సద్దుల బతుకమ్మ, 11న మహార్నవమి, 12న విజయదశమి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



8లో






# కొడుకు చేతిలో తండ్రి బలి

- ఆస్తి తగాదాల్లో తండ్రిపై దాడి చేసిన కొడుకు
- మృతుడి భార్యకు తీవ్ర గాయాలు
- వేములవాడలో పట్టపగలే దారుణం







**సూర్య వేములవాడ:**

వేములవాడ పట్టణంలో ఆదివారం పట్టపగలే దారుణ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్ కు చెందిన మామిండ్ల మల్లయ్య అనే వ్యక్తికి ఇరువురు భార్యలు. అయితే ఆస్తి పంపకాలు కాకపోవడంతో ఆస్తి కోసం మొదటి భార్య కొడుకు రాజేందర్ తండ్రిపై ఒత్తిడి తెచ్చిన తండ్రి పట్టించుకోలేదు. ఆదివారం తండ్రితో అతడి కొడుకు రాజేందర్ ఆస్తి పంపకాలపై మరోసారి ఇరువురు మధ్య వాగ్వివాదం కావడంతో అగ్రహానికి గురైన కొడుకు రాజేందర్ తండ్రి మల్లయ్య పై (మిగతా 2లో)

# రాష్ట్రంలోనే తొలిసారిగా కరీంనగర్‌కు ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు

(మొదటి పేజీ తరువాయి)

లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, కరీంనగర్ మేయర్ సునీల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన కొత్త బస్సులో ప్రయాణించారు. బస్సులోనే కరీంనగర్-2 డిపోకు చేరుకొని అక్కడ ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ ను పరిశీలించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. . ప్రస్తుతం 35 బస్సులు అందుబాటులోకి వచ్చాయని, త్వరలోనే మరో 39 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందని తెలిపారు. కరీంనగర్ తో పాటు నిజామాబాద్ కు 67, వరంగల్ 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్ కు 74 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు.కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు విపరీతంగా డిమాండ్ పెరిగిందని అన్నారు. రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్స్ ద్వారా కొత్త బస్సుల కొనుగోలుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేస్తోందని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రకియ కొనసాగుతోందని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె




బస్సులను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. 2013 బాండ్లకు సంబంధించిన డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, మిగిలిన బకాయిలను దసరాలోగా మిగతా ఉద్యోగుల ఖాతాలో జమచేస్తామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువస్తోన్న ఈ బస్సులు.. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగిస్తాయని అన్నారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి జిల్లాల్లో 500 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. రాబోయే కాలంలో హైదరాబాద్ తో సహా అన్ని జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా యాజమాన్యం కసరత్తు చేస్తోందని చెప్పారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులు నాన్ స్టాప్ గా నడుస్తాయని, తక్కువ సమయంలోనే కరీంనగర్ నుంచి హైదరాబాద్ కు చేరుకోవచ్చని అన్నారు. ఈ బస్సులను త్వరగా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన జేబీఎం సంస్థను ఈ సందర్భంగా అభినందించారు. మహాలక్ష్మి పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. 300 రోజుల్లో మహిళలకు 92 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3123 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. కరీంనగర్ రీజియన్ పరిధిలో 2.55 కోట్ల మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుని.. రూ.100 కోట్ల వరకు ఆదా చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ఆర్టీసీ ఉద్యోగులు సమర్థవంతంగా అమలు చేస్తున్నారని, నిబద్దత, అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ ముని శేఖర్, సీఎంఈ వెంకన్న, కరీంనగర్ ఆర్ఎం సుచరిత, జేబీఎం ప్రతినిధి చందన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

**ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రత్యేకతలివే...**

12 మీటర్ల పొడవు గల ఈ ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు హైటెక్ హంగులతో అందుబాటులోకి వస్తున్నాయి. ఈ బస్సుల్లో ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించారు. 41 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంది. బస్సులో లోపల 4 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంది. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుంది. గమ్యస్థానాల వివరాల కోసం బస్సులో ఎల్ఈడీ బోర్డులను ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం(ఎఫ్‌డీఎస్ఎస్)ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్సులకు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 300 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించవచ్చు. ఫుల్ చార్జింగ్ కు రెండున్నర గంటల సమయం పడుతుంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం ఈ బస్సుల్లో ఉంది.



## మృతుని కుటుంబానికి పరామర్శ

**- ఏనుగు మనోహర్ రెడ్డి**

**సూర్య బోయినపల్లి.**

బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన దాసరి బాబు గల్ఫ్ లో గుండెపోటుతో మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ,మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్మేందర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం,పవన్, తిరుపతి తదితరులున్నారు.



## అభివృద్ధిపై చర్చకు సిద్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మానేరు వాగు నుండి ఇసుకను ఎంత దోచుక ుపోయారు శ్వేత పత్రం విడుదల చేయడానికి తామంతా సిద్ధంగా ఉన్నామని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. నిన్నటి రోజు కేకే మహేందర్ రెడ్డిని విమర్శించిన బిఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల ప్రెస్ క్లబ్బులో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.సిరిసిల్ల మానేరు వాగు నుండి ఇసుకను ఎంత దోచుకుపోయారో సిరిసిల్ల ఎంత అభివృద్ధి చెందిందో చర్చకు సిద్ధమని మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి రావడానికి తామంతా సిద్ధంగా ఉన్నట్లు కాంగ్రెస్ నేతలు సవాల్ చేశారు. స్థానిక నాయకుడైన కేకే మహేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో తన పాత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసు అని,సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యల నేపథ్యంలో కేకే మహేందర్ రెడ్డి ముందుండి డబ్బులు జమ చేసి ట్రస్ట్ అప్పగించిన ఘనత కేకేదే అని అన్నారు.అలాంటి నాయకున్ని విమర్శించడం మానుకోవాలని హెచ్చరించారు. ఇసుక దొంగలు కూడా మాట్లాడమంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎల్లె లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కత్తెర దేవదాసు,ఆకునూరి బాలరాజు, గోనే ఎల్లప్ప,నేరెళ్ల శ్రీకాంత్,గుండ్లపల్లి గౌతమ్, రాగుల జగన్,కుడిక్యాల రవి,వేముల రవి, వంతడుపుల రవి,అన్నల్దాస్ భాను తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకొన్న శృంగేరి పీఠం శిష్య బృందం

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం ఉభయ తెలుగు రాష్ట్రాల శృంగేరి పీఠం సంచాలకులు పసర్లపాటి బంగారయ్య శర్మ రాజన్న ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి స్వామి వారి కళ్యాణ మండపం లో ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేసి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు, ఆలయ పర్యవేక్షకులు తిరుపతిరావు ఉన్నారు.



# కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు....?

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట- లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు10నెలల క్రితం పాత లో లెవెల్ వంతెనను తొలగించారు. రాకపోకల కోసం తాత్కాలిక మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు.భారీ వర్షాలకు ఎగువ మానేరు మత్తడి పొంగి తాత్కాలిక రోడ్డు పూర్తిగా కొట్టుకుపోయింది. సిద్దిపేట- కామారెడ్డి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కొట్టుకుపోయిన తాత్కాలిగా రోడ్డును పరిశీలించి, 5 రోజుల్లో తాత్కాలిక రోడ్డును నిర్మించాలని సదరు కాంట్రాక్టర్ కు ఆదేశాలిచ్చారు. సదర్ కాంట్రాక్టర్ కలెక్టర్



ఆదేశాలను బేఖాతరు చేసి 15 రోజులవుతున్న తాత్కాలిక మట్టి రోడ్డు పూర్తి చేయలేదు. నాలుగు రోజులు మట్టి పోసి మధ్యలో వదిలేశారు.మట్టి రోడ్డు పనులు పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంభీరావుపేట నుండి సుమారు 100 మంది రైతుల పొలాలు మానేరు వాగు అవతలి వైపు ఉండడంతో ప్రతిరోజు 30 కిలోమీటర్ల దూరం నుండి రావాల్సి వస్తుందని మండిపడుతున్నారు.నెలల తరబడి రాకపోకలకు అంతరాయం కలగడంతో అధికారులు ఏం చేస్తున్నారని బహిరంగంగానే విమర్శిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన పనులు చేయకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సంబంధిత అధికారులు పట్టించుకొని తాత్కాలిక మట్టి రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ఈ ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు.

## కొడుకు చేతిలో తండ్రి బలి

(మొదటి పేజీ తరువాయి)

దాడి చేశాడు. దీనిని అడ్డుకోబోయిన తల్లిపై కూడా దాడి చేయడంతో ఇరువురు తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన దంపతులను అంబులెన్స్ సాయంతో స్థానికులు ఏరియా ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మామిళ్ల మల్లయ్య మృతి చెందాడు. మృతదేహాన్నిపోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఆస్పత్రికి తరలించారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చర్మవ్యాధి పేరుతో.. బంగారం అపహరణ....

**సూర్య గంభీరావుపేట**

చర్మవ్యాధి పేరుతో బంగారం అపహరించిన సంఘటన ఆదివారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన గుండెల్లి అమృత లాల్ అనే వ్యక్తి ఎలుక కరిస్తే మండలకేంద్రానికి వెళ్లి వైద్యం చేయించుకొని నర్మాలకు తిరిగి వస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి తన దగ్గరికి వచ్చి నీకు చెట్ల పసరుతో చర్మ వ్యాధి నయం చేస్తా నని మాయ మాటలు చెప్పి వేరే వ్యక్తిని పిలిచి బండి మీద తీసుకెళ్లి వైన్స్ దగ్గర దింపి ఒకరు వెళ్ళిపోయాడు.మందు తాగుదామని మందు తీసుకొని వైన్స్ పక్కన ఉన్న చెట్టుకింద తీసుకెళ్లి చెట్ల పసరు పెడుతా నని చేతికి ఉన్న బంగారం తీసెయ్యి అని చెప్పగా తీసి ప్యాంటు లో వేసుకున్నాడు. ఆకుపసరు రాసినట్టు నటించి ప్యాంటు లో ఉన్న 6 గ్రాముల బంగారంతో గుర్తుతెలియని వ్యక్తి పారిపోయాడు. ఎత్తుకుపోయిన బంగారం విలువ సుమారు రూ.30 వేలు ఉంటుందని బాధితుడు అమృత లాల్ కుమారుడు గుండెల్లి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

# రైతన్నలను గోస పెడుతున్న రేవంత్ రెడ్డి సర్కారు

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**సూర్య, వీణవంక**



వానాకాలం సీజన్ ముగింపుకు వస్తున్నా నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించకుండా విధివిధానాలంటూ కాలయాపన చేస్తుందని, రైతు రుణమాఫీ విషయంలో కూడా ఇదే విధంగా వ్యవహరిస్తుందని, రైతు రుణ మాఫీ, రైతు భరోసాలలో కాంగ్రెస్ సర్కార్ ఫెయిలయిందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు. ఆదివారం వీణవంక మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గంగాడి కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి పలు బూత్ లలో పర్యటించి నూతన సభ్యత్వాలు చేపట్టారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి సభ్యత్వ నమోదుపై బిజెపి కార్యకర్తలకు, నాయకులకు తగిన దిశా మార్గదర్శనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల అమానుషంగా ప్రవర్తిస్తుందని అన్నారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ విషయంలో రైతాంగాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం గోస పెడుతుందని అన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎకరానికి సీజనకు రూ. 7500 చొప్పున అందజేస్తామని చెప్పి నేడు దాటవేసే ధోరణి అవలంబిస్తుందని అన్నారు. రైతు భరోసా సహాయం కోసం ఉప సంఘం కూడా ఏర్పాటు చేసి ప్రత్యేక సదస్సులు నిర్వహించి, వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు కూడా సేకరించిందని, కానీ నేటికీ హామీ మాత్రం నెరవేర్చకపోవడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ సక్రమంగా జరగలేదని, అనేక కారణాలతో చాలా మందికి ఈ రుణమాఫీ వర్తించలేదని అన్నారు. రుణాలు మాఫీ కాని రైతులకు బ్యాంకులు తిరిగి రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపడం లేదని, ఫలితంగా రైతులకు రుణాలు దక్కక, పెట్టుబడి సాయం అందక, ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదని, ఎన్నికల సందర్భంగా రైతుల పట్ల కపట ప్రేమను చూపెట్టి, నేడు రైతాంగాన్ని మోసం చేస్తుందని ఆయన మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన ఉంటే వెంటనే రైతు భరోసా, రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి సభ్యత్వ నమోదు జిల్లా కన్వీనర్ నరసింహ రాజు, సభ్యత్వ నమోదు మండల పరిశీలకులు సంజీవ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సమ్మిరెడ్డి నాయకులు దేవేందర్ రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జీ శ్రీనివాస్, బూత్ అధ్యక్షులు కోమల్ రెడ్డి, శ్రీనివాస్, గణేష్, రాజు, రాజయ్య, హరీశ్, శంకర్, కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులను సవరించాలి

## - ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వత రెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**



ఉపాధ్యాయుల సర్దుబాటు చేస్తూ జీవో 25న అమలు చేయాలని ఇచ్చిన ఉత్తరులను సవరించాలని సవరణ చేసిన అనంతరమే సర్దుబాటు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఏం పర్వత రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద విద్యానికేతన్‌లో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పిఆర్. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్ టి యు కార్యకర్తల శిక్షణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తప్పనిసరిగా తమ సర్వీస్‌కు సంబందించిన లీవ్ రూల్స్ మరియు పెన్షన్ రూల్స్‌పై కనీస అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అ ఉద్దేశ్యంతోనే ఎస్టీయూ సంఘ ఉపాధ్యాయులందరికి జిల్లా కేంద్రాల్లో సర్వీస్ రూల్స్, పెన్షన్ రూల్స్, తదితర అంశాలపై అనుభవజ్ఞులైన విషయనిపుణులచే శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అందులో భాగంగా ఈ రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, సిరిసిల్ల జిల్లాల సంఘ కార్యకర్తలకు శిక్షణ అందచేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిసిఏ రూల్స్, ఫిక్సేషన్, సీనియరిటీ లెక్కింపు తదితర అంశాలపై సీనియర్ నాయకులు సి. రమేష్ ఉపాధ్యాయులకు సంపూర్ణ అవగాహన కలిగేలా సవివరంగా చెప్పడం జరిగింది. 77 వసంతాల ఎస్టియు సంఘప్రస్థానం ఉద్యమ నిర్మాణం సంబంధించి శ్రీధర్ రావు, 1933 లీవ్, ఫండమెంటల్ రూల్స్ గురించి రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి అవంచ సుధాకర్ వివరిస్తూ ఉపాధ్యాయులు లేవనేత్తిన లీవ్ సమస్యలకు సంబంధించి పరిష్కార మార్గాలు సూచించడం జరిగింది. 1980 రివైజడ్ పెన్షన్ రూల్స్‌పై ఎస్టీయూ సీనియర్ నాయకులు పున్న గణేష్ మాట్లాడుతు ఉపాధ్యాయులు పదవీ విరమణ అనంతరం తమకు వచ్చే పెన్షన్ లెక్కలపై అవగాహన కలిగి ఉండాలని చెబుతూ పెన్షన్ రూల్స్‌పై సవివరంగా అవగాహన కలిగించడం జరిగింది. అనంతరం వివిధ సమస్యలపై వక్తలు మాట్లాడారు ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదవీ విరమణ చెందిన, పదోన్నతి పొందిన సంఘ బాధ్యులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్ర చారి, మెరుగు సతీష్, శ్రీకాంత్ రెడ్డి, బైరం హరికిరణ్, మచ్చ శంకర్, వివేకానంద విద్యానికేతన్ చైర్మన్ సొగాని కొమరయ్య, రాష్ట్ర బాధ్యులు రాజోజీ భూమయ్య శనిగరపు రవి, నడిపెల్లి సంతోష్ కుమార్, పిన్నింటి తిరుపతిరావు, సాన కిషన్, కందుకూరి దయానంద్, గాలేటి తిరుపతిరెడ్డి, వెలిచాల వెంకటస్వామి, తోటరాజు దాదాపు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమం

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ పండపంలో ఆదివారం రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉపాధ్యాయ వృత్తిలో మంచి సేవలు అందించిన శంకిశేల ప్రభాకర్ రావు ఉద్యోగ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో పాల్గొని శంకిశేల ప్రభాకర్ రావుని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ సభ్యత నమోదు కార్యక్రమం

**సూర్య, హుజురాబాద్**



మహిళా కాంగ్రెస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని కొత్తపల్లి-ఇందిరానగర్‌లో నిర్వహించినట్లు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత అన్నారు. మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మహిళా కాంగ్రెస్ పార్టీలో తమ పేర్లను నమోదు చేసుకుంటున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సొల్లు సునీత, కాంగ్రెస్ నాయకులు ఎండి. షాదిక్, షబానా, సన రఫియా, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అపూర్వం... అపురూపం...

**సూర్య, వీణవంక**



37 సంవత్సరాల క్రితం తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ అపూర్వమైన అపురూపమైన సంఘటనలను అనిర్వచనీయమైన అనుభూతితో నెమరు వేసుకున్నారు పూర్వ విద్యార్థులు ఆదివారం వీణవంక మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 1986-87 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు తమకు బోధించిన అధ్యాపకులను ఘనంగా సన్మానిం చారు. వారి మార్గదర్శకంలో నడవడం వల్లనే ఇప్పుడు ఈ ఉన్నత స్థితిలో ఉండగలిగామని వివరించారు. తాము ఇప్పటికీ ఆనాటి జ్ఞాపకాలను మరిచి పోలేదని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కొండపాక మాజీ ఎంపిటిసి ఆవాల మనమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను విప్లవ రచయితల సంఘం మాజీ రాష్ట్ర కార్యదర్శి, ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ ఖాసీం, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌లు ఆదివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట మాజీ ఉప సర్పంచ్ రామగుండం రాజ్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ గెల్లు రమేష్ ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య-మానకొండూర్**



మానకొండూర్ మండలం ఊటూరు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్య సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు కుటుంభ సమేతంగా కార్యక్రమానికి హాజరై వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులందరినీ కలుసుకొని 34 సంవత్సరాలు గడిచిందని ఇప్పుడు ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా అందరం కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. 15 సంవత్సరాల వయసులో విడిపోయి అన్ని బాధ్యతలు ముగించుకొని మళ్లీ 58 మంది విద్యార్థినీ విద్యార్థులను కలుసుకున్న అపూర్వ సంఘటనతో పూర్వ స్నేహితులు కళ్ళల్లో ఆనందభాష్పాలు వారి వారి అనుభవాలను భావో ద్వేగంతో పంచుకున్నారు. ఆనందంగా తమ తమ కష్టసుఖాలు స్నేహితులతో పాలుపంచుకున్నామని చెప్పారు. పూర్వ విద్యార్థులందరూ కలిసి ఆడి పాడి నృత్యాలు చేశారు. అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి,రమాదేవి ,విశ్రాంతి ఉపాధ్యాయులు సుదర్శన్,శ్రీధర్,రాజిరెడ్డి,పూర్వ విద్యార్థులు రేమిడి శ్రీనివా సరెడ్డి, పాకాల శంకర్,కనకం అశోక్,సర్వేష్,డినిర్మల, జి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహనీయుల అడుగుజాడల్లో యువత నడవాలి

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలో మాజీ ఉపసర్పంచ్ ప్రముఖ సామాజిక సేవకులు అనుమల్ల చంద్రమౌళి మాట్లాడుతూ మహనీయుల అడుగుజాడల్లో నేటి యువత ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ మధ్యకాలంలో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాటికి దూరంగా ఉండాలని స్వామి వివేకానంద సుభాష్ చంద్రబోస్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అను మల్ల మిత్ర మండల సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య కొత్తపల్లి**



కొత్తపల్లి పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో 1992-93 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు కొన్ని సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. గురువులు మాట్లాడుతూ తమను పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందనారు. అనంతరం పూర్వ విద్యార్థులు గురువులను శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడికక్కడ పేరుకుపోయాయని తక్షణమే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని న్యాయవాది బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కట్టే కోల లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో విద్యారంగానికి అనేక హామీలను ఇచ్చి వాటిని అమరుపరచడంలో తీవ్రంగా విఫలమైందని దుయపట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో కనీసమైన ఉపాధ్యాయ పోస్టులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా శాఖ కు మంత్రి లేరని తెలిపారు. విద్యాశాఖ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో అక్రమ ఇసుక రవాణా చేసినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని ఎస్ఐ తిరుపతి తెలిపారు. ఆదివారం వీణవంక గ్రామంలో విలేజ్ పెట్రోలింగ్ చేస్తుండగా ట్రాక్టర్ ఏపి 15 టిసి 7572/0330, ట్రాక్టర్ టిఎస్ 02 యుడి 6326 /6327 గల ట్రాక్టర్లు ఇసుక లోడుతో వెళ్తున్నాయి. కాగా డ్రైవర్, ఓనర్ లను ఇసుక రవాణా చేయుటకు ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయా? అని ఎస్ఐ తిరుపతి ప్రశ్నించారు. ఏమి లేవు అనడంతో ట్రాక్టర్లను డ్రైవర్, ఓనర్ లను పోలీసు స్టేషన్ కు తీసుకొని వచ్చి సంపంగి రాములు, సుద్దాల దేవుడుల పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రుపతి తెలిపారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

జగిత్యాల

సోమవారం 30 సెప్టెంబర్ 2024 4


# పోలీసుల ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

## - ఆల్ రౌండర్ గా ప్రతిభ కనబరిచిన జిల్లా ఎస్పీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్పీ పరేడ్ గ్రౌండ్ లో జగిత్యాల డివిజన్, మెట్పల్లి డివిజన్ పోలీసులకు ఆదివారం ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో జగిత్యాల ఎస్పీ క్రికెట్ టీమ్ మెట్పల్లి డివిజన్ విజయం సాధించింది. టాస్ గెలిచిన జగిత్యాల డివిజన్ టీం బ్యాటింగ్ చేయగా 81/4, 12 ఓవర్ లలో పరుగులు చేయగా మెట్పల్లి డివిజన్ క్రికెట్ టీం మూడు



బాల్ ముందుగా పరుగులు సాధించి విజయం సాధించారు. ఈ పోటీలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బెస్ట్ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ఆరిఫ్ అలీ ఖాన్, బెస్ట్ బ్యాట్స్మెన్ వినోద్ కుమార్, బెస్ట్ ఫీల్డర్ సుమన్, బెస్ట్ బౌలర్ రవికుమార్‌లు నిలిచారు.

# బతుకమ్మ – బోనాల – కోలాటం కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య కోనరావుపేట**

బతుకమ్మ - బోనాల - కోలాటం కార్యక్రమం పోస్టర్ ను ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ఆవిష్కరించారు. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ, పెరల్స్ఆర్ట్స్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం సుద్దాల లో అక్టోబర్ 1 తేదీన బతుకమ్మ - బోనాలు - కోలాటం శిక్షణ కార్యక్రమం ఋషి వాణి విద్యానికేతన్ లో ప్రారంభిస్తామని డైరెక్టర్ శరత్ కుమార్ తెలిపారు.ఆసక్తి గల మహిళలు,



యువతులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమం లో మాజీ వైస్ ఎంపిపి కచ్చుకాయ ఎల్లయ్య, మాజీ సర్పంచ్ కచ్చుకాయల బాలరెడ్డి , జిల్లా కళాకారుల సంఘం అధ్యక్షులు బొడ్డు రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఫిరోజ్ పాషా, పాఠశాల కరస్పాండెంట్ ఎరవెల్లి దాస్, బుర్ర రమేష్, బాదవేని కనక సిద్దిరాములు,బొడ్డు రమేష్ . అవురం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా సుధీర్ రావు పదవి బాధ్యతలు స్వీకరణ

**సూర్య,రాయికల్**




రాయికల్ మండల నూతన ఎస్సైగా సిహెచ్. సుధీర్ రావు పదవి బాధ్యతలు స్వీకరణ చేశారు.గతంలో రాయికల్ ఎస్సైగా పనిచేసిన అశోక్ సస్పెండ్ కాగా,ఆయన స్థానంలో మల్యాలలో విధులు నిర్వహించిన ఎస్సై సుధీర్ రావు రాయికల్ ఎస్సైగా నియమిస్తూ జిల్లా ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.దీంతో సుధీర్ రావు రాయికల్ ఎస్సైగా ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు.

## మల్యాల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా బత్తిని మల్లేశ్వరి

**సూర్య మల్యాల**



మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ శనివారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేశారు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ముత్యంపేట గ్రామానికి చెందిన బత్తిని మల్లేశ్వరి వైస్ చైర్మన్ గా గడ్డం జీవన్ రెడ్డి డైరెక్టర్లుగా బొల్లం పాపి రెడ్డి కంబాలరాజమల్లు రామిడి శేఖర్ బర్ల లింగయ్య డబ్బు సత్యవతి కనుకట్ల జలంధర్ యల్లా స్వామి రెడ్డి ముదం మల్లేశం ముప్పారపు విద్యా సాగర్ కొలకాని మారుతి కొంజర్ల రవీందర్ గాంధే కోటేష్ సింగిల్ విండో చైర్మన్ కోడిమ్యాల జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి జగిత్యాల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ మల్యాల గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిని నియమించినట్లు వ్యవసాయ శాఖ కమిషనర్ ఎం రఘునందన్ రావు ఉత్తర్వులు పేర్కొన్నారు.

## ఒక్కడే యువకుడు మూడు ప్రభుత్వ కొలువులు

**సూర్య పెగడపల్లి**



ఒక్కడే యువకుడు పట్టుదలతో చదివి మూడు ప్రభుత్వ కొలువులు సాధించాడు. మండలంలోని నందగిరి గ్రామానికి చెందిన పొన్నం ప్రణయ్ కుమార్ గౌడ్ పట్టుదలతో చదివి, ఇరిగేషన్ విభాగంలో ఏ ఇ ఇ, ఏ ఇ,గా ఇస్రో లో టెక్నికల్ అసిస్టెంట్, గా మూడు ఉద్యోగులకు ఉత్తీర్ణుడయ్యాడు. ప్రణయ్ తల్లిదండ్రులు, తమ ఊరి యువకుడు ఈ ఘనత సాధించినందుకు ఆదివారం తాజా మాజీ సర్పంచ్ గాజుల రాకేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## రైల్వే స్టేషన్లో స్వచ్ఛత హి సేవ

**సూర్య-కోరుట్ల**



స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రైల్వే స్టేషన్, దాని పరిసర ప్రాంతాలను శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో దాదాపు 35 మంది యువకులు భాగస్వామ్యం కావడం జరిగింది. ఈ కార్యక్రమంను ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ పట్టణంలోని యువకులు స్వచ్ఛంద సేవ సంఘాలు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో పాల్గొని దీనిని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గొనేల మహేష్,కోరుట్ల పట్టణ యువకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉర్దూ భాష పరీక్ష పోటీలు

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని మదీనా మస్జిద్ ఆవరణలో ఆబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఉర్దూ లాంగ్వేజ్ యొక్క పరీక్షలను హాఫీస్ మొహమ్మద్ సద్దాం ఆధ్వర్యంలో హాఫీస్ మొహమ్మద్ మునవర్ వా హాఫీస్ అన్వర్ వా హాఫీస్ అబ్దుల్ రాహుఫ్ పర్యవేక్షణలో ఇంగ్లీష్ మాధ్యమంలో చదువుతున్న విద్యార్థులకు ఉర్దూ భాషా పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షులు మహమ్మద్ సోహెల్,ఉపాధ్యక్షులు మొహమ్మద్ షాకీర్, సెక్రటరీ ముజాహిద్,తబ్లీక్ జమాత్ అధ్యక్షులు మొహమ్మద్ సాబీర్,షాకీర్, మొహమ్మద్ అబ్దుల్ హాశం,మొహమ్మద్ సబిల్, మహమ్మద్ జుబేర్,జమాతే ఇస్లామి అధ్యక్షులు శంషీరుల్ హా క్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఉచిత కంటి ఆపరేషన్‌లు చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని పావని కంటి ఆసుపత్రిలో ఆపి, రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన 11మంది నిరుపేదలకు జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ ఆదివారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. అనంతరం వారికి ఉచిత మందులు,కంటి అద్దాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డా.విజయ్,స్వామి రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య జగిత్యాల అర్బన్**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మున్సిపల్ కార్మికుడు మారంపల్లి పోచయ్యకు 9వ వార్డు జానకిరామ్ హౌసింగ్ బోర్డ్ కాలనీ సభ్యులు అందరు కలిసి ఆదివారం వారి కుటుంబానికి రూ 33600 ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. గత 15 సంవత్సరాలుగా హౌసింగ్ బోర్డ్ కాలనీలో పారిశుద్ధ్య కార్మికునిగా సేవలందిస్తూ అందరితో కలిసిపోయేవా డని కాలనీవాసులు గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ శ్రీలత రామ్మోహన్రావు, గాలి పెల్లి నరసయ్య, సత్య రావు, బోయినపల్లి ప్రసాద్ రావు, శ్రీనివాస్ యాదవ్ పాల్గొని వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి మృతికి ఎమ్మెల్యే సంతాపం

**సూర్య జగిత్యాల**

నీటి పారుదల శాఖ, సివిల్ సప్లయ్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తమ్ రెడ్డి మరణం పట్ల జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన సతీమణి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కుటుంబ సభ్యులకు తన సానుభూతిని ప్రకటించారు.

## పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లో అన్ని గ్రామాల పద్మశాలి సేవ సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఆధ్వర్యంలో పద్మశాలి సేవా సంఘం మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం బీర్పూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో పద్మశాలి అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు సభ్యులు అంతా కలిసి ఏకగ్రీవంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల పద్మశాలి సంఘ గౌరవ అధ్యక్షులుగా మెరుగు రాజేశం, అధ్యక్షులుగా ఆడెపు రవి, ప్రధాన కార్యదర్శిగా భోగ సత్తన్న, ఉపాధ్యక్షులుగా చెట్పల్లి సత్యనారాయణ, ఎనగందుల చంద్రశేఖర్, కోశాధికారిగా మేర్గు గంగాధర్, వివిధ గ్రామాలకు చెందిన వారు గౌరవ సభ్యులుగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మండలంలో పద్మశాలీల ఉన్నతికి కృషి చేస్తామని, పద్మశాలి సంఘాల అభ్యున్నతికి పాటుపడుతామని పద్మశాలీలంతా ఐక్యంగా ఏకతాటిపై ఉండేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ పఖ్వాడా ముగింపు వేడుకలు

**సూర్య-గోదావరిఖని**

హిందీ పఖ్వాడా-2024 ముగింపు వేడుకలు ఆదివారం ఇక్కడి ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు హాజరై మాట్లాడుతూ రోజువారీ అధికారిక పనిలో హిందీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించిన అనేక ఆకర్షణీయమైన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. దేశానికి ఏకీకృత భాషగా




హిందీ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. భారతదేశం యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వంతో వారిని పెంపొందించడం ద్వారా పిల్లలకు హిందీ భాషను నేర్పించాలని తలిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా టౌన్‌షిప్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన వైబ్రెంట్ సాంస్కృతిక కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 14 విభిన్న పోటీలలో గెలుపొందిన విజేతలను ఈడి సత్కరించారు. ఈ వేడుకల్లో రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్ట్ కు చెందిన ఆయా విభాగాల జనరల్ మేనేజర్లు, హెచ్ ఓ డి లు, దీప్తి మహిళా సమితి సభ్యులు, యూనియన్, అసోసియేషన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మేలు రకం విత్తన ఎంపికతో అధిక దిగుబడి


**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పత్తి సాగులో మేలు రకం విత్తనాల ఎంపికతో అధిక దిగుబడి సాధించవచ్చని రాశి స్విఫ్ట్ కంపెనీ ఆర్ బీ ఎం ప్రదీప్ కుమార్, టీ ఎస్ ఎం వెంకట రమణారెడ్డి తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం ఊశన్నపల్లిలో రాశి సీడ్స్ నూతన పత్తి రకం రాశి స్విఫ్ట్ బిజి 2 సాగుపై కూస రాజు రైతు చేనులో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. రాశి స్విఫ్ట్ తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడిచ్చే హైబ్రిడ్ రకం అని, రసం పీల్చు పురుగులు, పచ్చ దోమ, తెల్ల దోమ, తామర పురుగులను సమర్థవంతంగా తట్టుకుంటుందని అవగాహన కల్పించారు. పత్తి తీత సులభంగా ఉంటుందని, తక్కువ కాలంలో ఎక్కువ దిగుబడినిచ్చే హైబ్రిడ్ రాశి స్విఫ్ట్ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఓలు హరీష్, గడ్డి శ్రీనివాస్, కోట శ్రీనివాస్ గౌడ్, ఉషన్నపల్లి, పందిళ్ళ, అరేపెల్లి గ్రామాలకు చెందిన సుమారు 300 మంది రైతులు పాల్గొన్నారు.

## బేగంపేటలో పట్ట పగలే వెలుగులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామంలో పట్టా పగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి. ఎంసీబీలు,బ్రేకర్‌లు చెడిపోవడంతో వీధి దీపాలు వెలుగుతున్నాయి. పలు ప్రాంతాలలో వీధి దీపాలు వెలిగి ఉండడంతో గ్రామపంచాయతీపై అదనపు భారం పడు తుంది. అధికారులు ఇప్పటకయినా పట్టించుకోని పట్టపగలు వీధి దీపాలు వెలగకుండా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## లారీ ఓనర్స్ సమస్యలు పరిష్కరించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్రంలో లారీ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు సి. అంజిరెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్క్రాప్ పాలసీ, క్వార్టర్లీ టాక్స్ మాఫీ, సింగిల్ పర్మిట్, లోకల్ కారిలకు ఇన్సూరెన్స్ రుసుం తగ్గింపు, 15 ఏళ్లు దాటిన కార్తీక ఫిట్ నెస్ ఫీజు తగ్గింపు, తదితర అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించుకునే వరకు లారీ ఓనర్స్ ఐక్యంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అసోసియేషన్ ఛైర్మన్ రామినేని శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, పెద్దపల్లి లారీ ఓనర్స్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ భారీ, కార్యదర్శి బూత్కూరి తిరుపతి, ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి ఎండి జహంగీర్, కోశాధికారి ఎండి అఫ్జల్, రాష్ట్ర, జిల్లా అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కన పెరిగిన తుమ్మలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ మార్కెట్ చౌరస్తా నుండి జేఎన్టీయూ కళాశాల మీదుగా సోలార్ విద్యుత్ కేంద్రం వరకు రోడ్డు పక్కన తుమ్మలు పెరిగాయి. ప్రతిరోజు ఈ రోడ్డు వెంబడి వందలాది ద్విచక్ర వాహనదారులు ప్రయాణిస్తూ ఉంటారు. తుమ్మలు రోడ్డు మీదకు రావడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు ఈ తుమ్మ పొదలలో పందులు, కుక్కలు ఆవాసం ఏర్పరచుకున్నాయి. ఒక్కొక్కసారి ఇవి ఆకస్మాత్తుగా బయటకు రావడంతో ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాలపాల వుతున్నారు. ముఖ్యంగా సింగరేణి ఉద్యోగులు రాత్రివేళ విధులకు వెళ్లే సమయంలో తీవ్రమైన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు స్పందించి, తుమ్మలు తొలగించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎల్ వి పి వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం

**సూర్య ఓదెల**



సదా అక్షయ పౌండేషన్ ఆధ్వ ర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిర ంలో 300 వరకు కంటి పరీక్షలు చేసిన ఎల్ వి పి బృందానికి స్థాని క ఎస్సై అశోక్ రెడ్డి అభినందనలు తెలిపారు. పౌండేషన్ జాతీయ కార్యదర్శి మెరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజ రైన ఎస్సై అశోక్ రెడ్డి మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ నేత్ర, అవయవ, శరీర దానాలపై ఎంతో కృషి చేస్తూ ఎందరో బాధితులకు వెలుగులు పంచడమే కాకుండా నిరంతరం వైద్య శిబిరాలు, పర్యావరణ పరిరక్షణకు సంబంధించి సేవలు చేయడం అభినందించాల్సిన విషయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో అల్లం సతీష్, కొండ్ర వేణు, మల్లేశం, వెంకటే శ్వర్లు,సంతోష్, నిఖిల్,సారంగం క్యాతం వెంకటేశ్వర్లు, సాయి, కృష్ణ, ఎల్ వి పి నుండి డాక్టర్ సుబ్బారావు, లోకేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సికింద్రాబాద్‌లోని హరిహర కళా భవన్‌లో తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి మండలం కలవచర్ల గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారాని నూనె మల్లీశ్వరిని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు దుద్యాల శ్యామల ను, కొలిపాక రాజ్యలక్ష్మిని ఘనంగా శాలువా కప్పి సన్మాన పత్రంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు, ఫోరం నాయకులు, నాయకురాల్లు పాల్గొన్నారు.

## నిరుపేద ఆటో డ్రైవర్‌ను ఆదుకోండి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణం చింతలవాడకు చెందిన ఆటో డ్రైవర్ మొహమ్మద్ ఖాజా మొహియొద్దీన్ అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్నాడని అతని ఆరోగ్య కర్చులకు దాదాపు 5 లక్షల వరకు ఖర్చువుతుందని, తమ దగ్గర అంత డబ్బు పెట్టే స్తోమత లేదని అతని భార్య ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త ఆటో నడుపుకుంటూ తన ఇద్దరు పిల్లలను పోషించేవాడని, నడుము కింద భాగంలో హిబ్ రిప్లై స్మెంట్ చేయాలని, అప్పుడే అతను నడవగలుగుతాడని డాక్టర్లు వెల్లడించారని, అతని ఆపరేషన్ ఖర్చులకు దాదాపు 5 లక్షల వరకు ఖర్చువుతుందని, దాతలు ఎవరైనా ఉంటే తమను ఆదుకోవాలని వేడుకున్నారు. ఫోన్ పే, గూగుల్ పే ఫోన్ నెంబర్ 9866569257కు దాతలు సహాయం చేయాలని వేడుకున్నారు.

## 30న డిపార్టుమెంటల్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో ఆర్జీ-3 అండ్ ఏపీఎ డబ్ల్యుపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం డిపార్టుమెంటల్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కే.వి.ఎన్.రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున క్రీడాకారులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

## నేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**సూర్య మంథని**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., మంథని యొక్క సర్వసభ్య సమావేశం ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించ తలపెట్టినట్లు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు.ఈ సమావేశంలో సంఘ జమ,ఖర్చులు, అంచనా బడ్జెటు, ఇతర అంశాలపై చర్చించి తీర్మాణించనున్నట్లు ఆయన తెలిపారు.కావున ఈ సమావేశానికి పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులు, రైతులు, మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఆర్జీ-2 డివిజన్‌లో డిపార్ట్మెంటల్ పోటీలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 డివిజన్ డిపార్ట్మెంటల్ పోటీలను 8వ కాలనీ లోని సిఇఆర్ క్లబ్ నందు నిర్వహించారు. సాంస్కృతిక, చెస్ పోటీ మరియు క్యారం పోటీలను నిర్వహించడం జరిగింది. క్రీడాకారులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సూర్య మంథని**

మంథని మున్సిపల్ వర్కర్స్ యూని యన్ జనరల్ బాడీ సమావేశం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో జరిగింది. ఈ సందర్భంగా సిఐ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, కనీస వేతనం 26 వేల రూపాయలు అమలు చేయాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన వెయ్యి రూపాయల వేతనాన్ని మంథని మున్సిపాలిటీలో అమలు చేయడం లేదని అన్నారు. ఎన్.ఎం.ఆర్ కార్మికులను కాంట్రాక్టు పద్ధతిలో విలీనం చేయాలని, పెండింగ్ లో ఉన్న సబ్బులు, నూనెలు, చెప్పు లతో పాటు బట్టల కూలి డబ్బులు ఇవ్వాలని తదితర సమస్యల పరిష్కారం కొరకు సెప్టెంబర్ 30న చేపట్టబోయే చలో కలెక్టరేట్ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, మున్సిపల్ కార్మికులు చిప్పకుర్తి చందు, ఎడ్లపల్లి రాజయ్య, సింగారపు గట్టయ్య, రాజయ్య, భాగ్య పాల్గొన్నారు.



## పట్టభద్రుల అభిప్రాయాన్ని శాసనమండలిలో
# బలంగా వినిపించగలిగే నాయకున్ని ఎన్నుకోవాలి




**- లక్ష్ విద్యా సంస్థల అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాఖ్ అలీ ఖాన్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పట్టభద్రుల అభిప్రాయాన్ని శాసనమండలిలో బలంగా వినిపించగలిగే నాయకున్ని ఎన్నుకోవాలని లక్ష్ విద్యా సంస్థల అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాఖ్ అలీ ఖాన్ న్నారు.లక్ష్ విద్యా సంస్థల అధినేత, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ ముస్తాఖ్ అలీ ఖాన్ ఆదివారం నాడు ఎస్-ఎస్ ఫంక్షన్ హాల్ లో ఎమ్మెల్సీ ఎన్నికల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముస్తాఖ్ అలీ ఖాన్ పిలుపుని అందుకున్న పట్టభద్రులు దాదాపుగా 1600 మంది ఈ కార్యక్రమంలో చైతన్యంగా పాల్గొన్నారు. పట్టభద్రులను ఉద్దేశించి ముస్తాఖ్ అలీ ఖాన్ ఇలా మాట్లాడుతూ ప్రతి వ్యక్తి గ్రాడ్యుయేషన్ పొందడానికి ఎంతో శ్రమను ఎన్నో నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుంది. చెప్పాలంటే ప్రజాస్వామ్యానికి, రాబోయే తరం యొక్క భవిష్యత్తుకు బాటలు వేసేది వీరే. ఏ దేశానికైనా, రాష్ట్రానికైనా యువతే ప్రధానమైన శక్తి. ఆ యువతకు సంపాదించగలిగిన మార్గాన్ని చూపెట్టినప్పుడు అభివృద్ధి పరుగందుకుంటుంది. విద్యారంగంలో కార్పొరేట్ స్థాయిలో నాకున్న అనుభవం దృష్ట్యా నేను ఆ దారిని చూపెట్టే మార్గదర్శిని కావాలని అనుకుంటున్నాను. నా యొక్క స్వార్థం లేని ఈ ఆశయానికి పట్టభద్రుల మద్దతు అనివార్యం" అంటూ తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కార్యక్రమానికి విచ్చేసిన పట్టభద్రులు కూడా "విద్యా రంగంలో ఇంతటి అనుభవం కలిగిన నేత ఎమ్మెల్సీగా గెలుపొందితే సమాజానికి ఎన్నో ప్రయోజనాలు చేకూర్చే అవకాశం ఉన్నదని, యువతను పట్టిపీడిస్తున్న నిరుద్యోగ సమస్యకు స్వస్తి వాచకం పలకవచ్చు" అని తెలిపారు.. కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ నియోజకవర్గం లో పోటీ చేస్తోన్న ఎమ్మెల్సీ అభ్యర్థిగా గ్రాడ్యుయేట్లను ఉద్దేశించి ఆయన మాటల్లో...



**గ్రాడ్యుయేట్లకు:**

ఈ రోజు మీది, మీరు ఈ గౌరవప్రదమైన స్థాయిని చేరుకున్నందుకు మీరు ఎంత గర్వపడతారో మాటలు ఎప్పుడూ పూర్తిగా వ్యక్తం చేయలేవు. మీరు శ్రమించారు, నిద్రను త్యాగం చేశారు, మీ శక్తిని వెచ్చించారు. ఈ విజయాన్ని పొందడానికి సవాళ్లను అధిగమించారు. మీరు ఈ క్షణాన్ని కలగన్నారు, కానీ అంతకన్నా ముఖ్యంగా, మీరు ముందుకి వెళ్లే మరింత గొప్ప కలలకు పునాదిని నిర్మించారు.కానీ నేను మీకు చెప్పదలుచుకున్న విషయం ఏమిటంటే మీరు మొదలుపెట్టబోయే యాత్ర కేవలం విద్యా విజయాలు లేదా వృత్తి లక్ష్యాల గురించి మాత్రమే కాదు. ఇది మీ జీవితంలో మీ ప్రయోజనం, మీ స్థానం కనుగొనడం గురించి.

**తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు:**

ఈ హాలులో ఉన్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు, నా హృదయపు లోతుల్లోంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ విజయోత్సవం వెనుక ఉన్న అసలైన వీరులు మీరు. ఈ గ్రాడ్యుయేట్లకు మీరు అందించిన మార్గనిర్దేశం, ప్రేమ, మరియు మద్దతు అమూల్యం. వారు స్వయాన్నే నమ్ముకోలేని సమయంలో మీరు వారిని నమ్మారు, మీరు వారిని నక్షత్రాలను చేరుకునేలా ప్రేరేపించారు. ఈ రోజు సాధ్యమైనందుకు మీ కృషి ఎంతో పాత్రపోషించింది.

**ఎమ్మెల్సీ అభ్యర్థిగా నా అభివృద్ధి దృష్టికోణం:**

ఈ రోజు మీ ముందుకు వచ్చినప్పుడు, నేను ఎందుకు ప్రజా సేవ మార్గాన్ని ఎంచుకున్నానో, మీరు నాపై నమ్మకం ఉంచినట్లయితే ఎమ్మెల్సీ గా సేవ చేసే అవకాశాన్ని పొందినప్పుడు నేను తీసుకువచ్చే సానుకూల మార్పు గురించి మీతో పంచుకోవాలన ఎకుంటున్నాను.



కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాలు ఎల్లప్పుడూ తమ సాంస్కృతిక సంపద, కృషి చేసే ప్రజలు మరియు అపారమైన సామర్థ్యాలతో పేరుపొందాయి. కానీ, ముఖ్యంగా విద్య, యువత సాధికారత, ఉపాధి అవకాశాలు, సుస్థిర అభివృద్ధి పరంగా మనం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాము.

**అందరికీ విద్య:**

విద్య పురోగతి సాధించడానికి శక్తివంతమైన సాధనం అని నేను ??ఢంగా విశ్వసిస్తున్నాను. ప్రతి పిల్లవాడు, అతని ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ, నాణ్యమైన విద్యకు సమానంగా చేరుకునేలా చేయడమే నా లక్ష్యం. ప్రభుత్వ పాఠశాలల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, వినూత్న బోధనా కార్యక్రమాలను ప్రవేశపెట్టడం, అర్హులైన విద్యార్థులకు విద్యా పథకాలు అందించడం కోసం నేను కృషి చేస్తాను.

**నైపుణ్యాభివృద్ధి, ఉపాధి:**

విద్య కేవలం సూత్రాలతో ముగియకూడదు. విద్య మరియు ఉపాధ్యక్షత మధ్య అంతరాన్ని తగ్గించాల్సిన అవసరం ఉంది. ఎన్నికైనట్లయితే, నేను మా నియోజక`వర్గం అంతటా శిక్షణా కేంద్రాలను స్థాపిస్తాను, అక్కడ యువతలకు సాంకేతికత, వ్యవసాయం, ఆరోగ్యం, లేదా వ్యాపారంలో పరిశ్రమలు కోరుకునే ఆచరణాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేసే అవకాశాలు కల్పిస్తాను.

**మహిళల, బాలికల సాధికారత:**

మా ప్రాంత భవిష్యత్తు మహిళల సహాయానికి, వారి సాధికారతకు ఆధారపడి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు ఆర్థికంగా స్వతంత్రంగా మారటానికి కావలసిన నైపుణ్యాలు, వనరులు, అవకాశాలను అందించే పథకాలను రూపొందించడానికి నేను కట్టుబడినాను.

**మౌలిక సదుపాయాలు, గ్రామీణాభివృద్ధి:**

మా నియోజకవర్గంలోని అనేక భాగాలు ఇంకా ప్రాథమిక మౌలిక సదుపాయాలకు లోటు ఉన్నాయి. అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో మంచి రహదారులు, నీటి సరఫరా వ్యవస్థలు, వైద్య సదుపాయాలను అభివృద్ధి చేయడం నా ప్రాధాన్యతగా ఉంటుంది.

**యువత మరియు క్రీడా కార్యక్రమాలు:**

క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా యువత ప్రోత్సాహాన్ని పెంచే పథకాలను ప్రోత్సహించడానికి నేను కృషి చేస్తాను. మా ప్రాంతంలో అపారమైన ప్రతిభ ఉంది. నేను యువత అకాడమిక్ కంటే బయట వారి సామర్థ్యాలను అన్వేషించడానికి ప్రోత్సహించే వేదికలను మరియు క్రీడా సదుపాయాలను సృష్టించాలని కోరుకుంటున్నాను.

**గ్రాడ్యుయేట్లకు చెప్పదలుచుకున్నదేమిటంటే:**

మీరు భవిష్యత్తు నాయకులు, మార్పు సాధకులు, మరియు మా ప్రాంత భవిష్యత్తును ఆకారమివ్వగలవారు. మీరు మీ జీవితాలను మాత్రమే కాకుండా, మీ చుట్టూ ఉన్న అందరి జీవితాలను మార్పుగల శక్తి మీలో ఉంది. మీరు ఎక్కడ నుండి వచ్చారో గర్వించండి.



## ఉమ్మడి జిల్లా రెడ్డి సంక్షేమ సంఘాలచే
# సుడా చైర్మన్‌కు ఘన సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉమ్మడి జిల్లా ఆర్ బివిఆర్ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్ని రెడ్డి సంఘాలను కలుపుకుని సీతారాంపూర్ లోని రెడ్డి కళ్యాణ మంటపంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డికి ఘన సన్మానం చేశారు.మొదట నరేందర్ రెడ్డితో పాటు ముఖ్య నాయకులు రాజా బహద్దూర్ వెంకట్ రాంరెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి కోలాటాలు డప్పులు ఒగ్గుడోలు కళాకారులతో ర్యాలీగా రెడ్డి కళ్యాణ మంటపం చేరుకున్నారు.అన్ని రెడ్డి సంఘాల ప్రతినిధులు సుడా చైర్మన్ ను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి బిడ్డలు అన్ని కులాలు మతాల వారితో సత్సంబంధాలు కలిగి ఉంటారని అన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల నుండి ప్రత్యేకంగా తనను సన్మానించడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఆర్ బివిఆర్ఆర్ అధ్యక్షులు కార్యవర్గం ఐక్యవేదిక నాయకులు జేఏసి నాయకులు దాదాపు రెండు వేల మంది అన్ని రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## స్టాం వాటర్ డ్రైనేజీ, సీసీ రోడ్లు,
# డ్రైనేజీ సమస్యలను పరిశీలించిన కమీషనర్

**- సమస్యల పరిష్కారం కు అధికారులకు ఆదేశాలు జారీ**

**- పలు డివిజన్ లలో పర్యటన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్**

**సూర్య కరీంనగర్ జిల్లా**



కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి లో భాగంగా ఆదివారం రోజు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ 28,35,55 డివిజన్ లలో పర్యటించారు. మొదటగా 55 వ డివిజన్ మంకమ్మతోట ఏరియాలలో స్థానిక కార్పోరేటర్ జితేందర్ తో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదుల మేరకు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం సమస్యను తనిఖీ చేసి పరిశీలించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం కోసం అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. మరో వైపు 28 వ డివిజన్ పరిధిలోని అశోక్ నగర్ లో స్థానిక కార్పోరేటర్ నాంపల్లి శ్రీనివాస్ తో కలిసి స్టాం వాటర్ డ్రైనేజీ సమస్యను తనిఖీ చేశారు. డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మరో వైపు 35 వ డివిజన్ సప్తగిరి కాలనీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. నగరపాలక సంస్థ ద్వారా గతంలో నిర్మాణం చేసిన సానిటేషన్ వెహికిల్ షెడ్డును కూడ సందర్శించి తనిఖీ చేశారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమ ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు, స్వీయ రక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### - వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణ పరిధిలోని స్థానిక ఫంక్షన్ హాల్లో పట్టణ పరిధిలోని హాస్పిటల్స్ యాజమాన్యంతో వేములవాడ పట్టణ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధిగా హజారై సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలపై ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఉండటం వలన నేరస్తులు నేరం చేయడానికి ఒకటికి రెండు సార్లు అలోచిస్తారని, సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామలలో,పట్టణలలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, గ్రామాల్లో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపారు. కేసుల ఛేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని, గ్రామలలో, పట్టణలలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని తెలిపారు. వేములవాడ పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుగకు వచ్చిన హాస్పిటల్స్ యాజమాన్యనికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏఎస్పీ వెంట టౌన్ సిఏ వీరప్రసాద్,హాస్పిటల్స్ యాజమాన్యం ఉన్నారు.

## గ్రామ దేవతలను దర్శించుకున్న ప్రభుత్వ విప్

**సూర్య రుద్రంగి**





రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామ దేవతలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ముత్యాల పోచమ్మ, ఈరన్నపేట పోచమ్మ, ఇందురు పోచమ్మ దేవతల వద్ద కుటుంబ సమేతంగా ఆయన ప్రత్యేక పూజ నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తన స్వగ్రామమైన రుద్రంగి గ్రామదేవతలకు కుటుంబ సమేతంగా వచ్చి ముక్కులు చెల్లించుకోవడం జరిగిందన్నారు ఈ ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి పంటలు బాగుండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవతలను మొక్కుకోవడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## హైమాస్ లైట్ల వితరణ

**సూర్య.ఇల్లంతకుంట**



మండలంలోని రేపాక గ్రామ పంచాయతీకి రెండూ హైమాస్ లేట్లను ఐదువేల విలువ గలవి తాజా మాజీ ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం వితరణగా అందజేశారు. గ్రామంలో గత కొంతకా లంగా బస్ స్టాండ్ ఆవరణలో లైట్లు లేక చీకటితో ప్రజలు ఇబ్బంది పడు తున్నారని, స్పందించిన మాజీ ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం తన స్వంత ఖర్చులతో 5 వేల విలువగల హైమాస్ లైట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దయాసాగర్,వార్డు మాజీ మెంబర్ గూడ బాబు,ప్రతాపరెడ్డి, ఆకులచంద్రయ్య, కనుకయ్య,గుర్రం చెంద్రారెడ్డి, కరొబారి బాబు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కేకే మహేందర్ రెడ్డి పరామర్శ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని పలువురు మృతుల కుటుంబాలను సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే.మహేందర్ రెడ్డి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బరిగేలా కిషన్, పల్లె రాములు కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగ బాల్ రెడ్డి, యుండి ఖురేష్, శ్రీగాధ గ్రామానికి చెందిన వడ్ల పెంటయ్య, కొళామద్ది గ్రామానికి చెందిన, భూపతి మైపాల్,చాత్రబోయన రాములు,నాగంపెట గ్రామానికి చెందిన పొత్తురి బాలనర్సు, లు ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధైర్యం పడోద్దని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పిస్తూ వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట మండల అధ్యక్షులు ఏండి హమీద్ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అదికార ప్రతినిధి పర్శహన్మండ్లు జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి, ఏఎంసి వైస్ చైర్మన్ పాతూరి అంజిరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి, పట్టన అధ్యక్షులు పాపగారి రాజు గౌడ్, మల్యాల రాజ్ వీరు మార్కెట్ డైరెక్టర్లు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు సంఘ భవనంలో బోర్వెల్ నిర్మాణం

**సూర్య.ఇల్లంతకుంట**



మండల కేంద్రమైన ఇల్లంతకుంట మండల మున్నూరు కాపు సంఘ భవనం ఆవరణలో బోర్ వెల్ నిర్మాణానికి మండల అధ్యక్షులు యాస తిరుపతి, సంఘ సభ్యులు కలిసి భూమి పూజ చేసి ప్రారంభించారు. బోర్ వెల్ నిర్మాణానికి సహకారాలు అందించిన మానకొండూర్ ఎమ్మె ల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ, మాజి ఎంపీపీ పూట్నూరి వెంకట రమణ రెడ్డిలకు మున్నూరు కాపు కుల సంఘ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు మండల శాఖ అధ్యక్షుడు యాస తిరుపతి, ప్రధాన కార్యదర్శి అవారి బాలయ్య, ఉపాధ్యక్షుడు కుస నరేష్,సంఘ సభ్యులు కొట్టే వెంకన్న, ల్యాగల బాగయ్య, ఆకుల చంద్రయ్య, ఇల్లంతకుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొల్లం పరశురాం, పాత్రికేయుడు కమటం పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటా

### - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**సూర్య కోనరావుపేట**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మి నరసింహారావు అన్నారు. ఆదివారం కొనరావుపేట మండలంలోనిసుద్దాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త శ్రీ రామోజ్ విష్ణు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని అయన పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. పిల్లలకు భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తానని భరోసానిచ్చారు. వీరి వెంట సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, కొలనూర్ ప్యాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు,బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య, ప్యాక్స్ వైస్ చైర్మన్ కాశవేణి మహేష్ యాదవ్, మాజీ సర్పంచ్ గోపు పర్శరాములు,సుద్దాల గ్రామ శాఖ అధ్యక్షులు వంగాల శ్రీనివాస్,మహేష్ యాదవ్,సుమన్, మహేష్, రవి, అంజయ్య,నాగరాజు, ఆంజనేయులు, కాంతయ్య, దావీదు,గిరి,ఎల్లయ్య, దిలీప్, అన్వేష్, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ

**సూర్య. ఇల్లంతకుంట**



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు గుండ ముత్తయ్య గౌడ్ తల్లి వెంకవ్వ మరణించగా, వెల్జీపూర్ గ్రామంలో గుండ ముత్తయ్య కుటుంబానికి మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం పరామర్శించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్దం వేణు,ఇల్లంతకుంట మండల సెస్ డైరెక్టర్ మళ్లుగారి రవిందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఉడుతల వెంకన్న, మాజీ ఉప-సర్పంచ్ సంతోష్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యవసర సరకుల పెరుగుదలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో సిరిసల్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిత్యావసర ధరలను పెంచడం నిరసిస్తూ సిరిసిల్ల గాంధీ చౌక్ వద్ద సిపిఐ నాయకులు నిరసనకు దిగారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు,ఉపాధ్యక్షుడు పంతం రవి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వలో ఉన్న బిజెపి కార్పొరేట్ శక్తులకు తలోగ్గి రోజురోజుకు నిత్యవసర సరుకులు ధరలను పెంచుతూ పోతుందని ఆరోపించారు. సామాన్య మానవుడు ఉపయోగించే పప్పు,ఉప్పు,నూనెలపై విపరీతంగా ధరలు పెంచడం సరికాదన్నారు. కార్పొరేట్ శక్తులకు తలొగ్గి ప్రధాని నరేంద్ర మోడీ ఇష్టమొచ్చినట్లు ధరలు పెంచి సామాన్యుడు బతకలేని స్థితికి తీసుకొస్తున్నాడని వారు ఆరోపించారు. పెంచిన నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మీసం లక్ష్మణ్,అజయ్ వేణు, బాలరాజు,గణేష్,నరసవ్వ,పద్మ,అనురాధ, జయంతి, బాలవ్వ, అంజలి, బుధవ్వ,రమ్య,కళావతి, భాను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షుని జన్మదిన వేడుకల్లో ఆది

**సూర్య రుద్రంగి**



రుద్రంగి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ జన్మ దినవేడుకలకు వేము లవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మోహన్ రెడ్డితో కేక్ కట్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సామ మోహన్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదిన వేడుకల్లో ప్రభుత్వ ఎమ్మెల్యే ఆదర్శంగా పాల్గొనడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, చెలుకల తిరుపతి, ఎర్రం గంగా నర్సయ్య, బైరి గంగ మల్లయ్య, తర్రె లింగం, గండి నారాయణ, పల్లి గంగాధర్, మాడిశెట్టి అభిలాష్, పూదరి మహిపాల్, సూర యాదయ్య, మహిపాల్ రెడ్డి, గండి అశోక్, దయ్యాల శ్రీనివాస్, అక్కెనపల్లి శ్రీనివాస్, గంగాధర్, శ్రీధర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'గంగమ్మ'కు బీఆరెస్ నేతనివాళి

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణానికి చెందిన "వడ్లకొండ (హోటల్) గంగమ్మ" ఆదివారం మరణించగా, వారి భౌతిక కాయానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగమ్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట పిట్టల వెంకటేశం, కర్ల శేఖర్, ప్రేమ్ చారీ, పండుగ రాజు, పోచెట్టి, లాల నర్సింగం, శ్రీకాంత్, కనకరాజు, రవి,రమేష్, శ్రీనివాస్,మహేష్, దేవయ్య తదితరులు ఉన్నారు.

### రాజన్న ఆలయ గోశాలలో

## గోపూజ చేసిన జిల్లా కలెక్టర్

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సంజయ్ కుమార్ ఝా కుటుంబ సమేతంగా రాజన్న ఆలయ జగిత్యాల రోడ్డులో ఉన్నటువంటి గోశాలలో గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ఆలయ అర్చక స్వాములు పాల్గొన్నారు.

## శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు
# ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

**దసరా నవరాత్రులకు సమయం దగ్గర పడుతుంది. మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలయంతో పాటు పరిసరాల వీధులన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నాయి.శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల ఆశీస్సులతో అక్టోబర్ 3 నుండి ప్రారంభమవుతున్న శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు 12 తేదీ వరకు కన్నుల పండుగగా, ఘనంగా, అత్యంత పవిత్రతతో నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయానికి వచ్చే రహదారులను ఆకర్షణీయమైన విద్యుద్దీపాల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు.**



శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులు. నవరాత్రి సమయంలో అమ్మవారిని దర్శిస్తే సర్వ శుభాలను, ఐహిక సుఖాలతో పాటు మోక్షాన్ని పొందవచ్చని శాస్త్ర వచనం. ఈ నవరాత్రి రోజులలో శ్రీ మహాశక్తి దేవాలయం ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుంది. ముఖ్యంగా ప్రతి ఏటా అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు ఇప్పటికే ప్రారంభం కాగా వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 లేదా నవరాత్రి దీక్షను ప్రతి ఏటా స్వీకరిస్తు నియమనిష్ఠలతో అమ్మవారిని సేవిస్తూ, తరిస్తున్నారు. నవరాత్రోత్సవాలలో భవాని దీక్ష చేపట్టి అమ్మవారిని భక్తితో కొలిస్తే ఎలాంటి బాధనుంచైనా ఉపశమనం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం భక్తులలో ఉంది. అందుకే దేవాలయ ప్రారంభం నుండి మొదలుకొని నేటి వరకు ఇక్కడ భవాని దీక్ష చేపట్టే భక్తులు గణనీయంగా పెరిగిపోయారు. స్త్రీ, పురుష భేదములు లేకుండా అందరూ ఆచరించే విశిష్ట భవానీ దీక్ష కోసం కరీంనగర్ జిల్లాతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల నుండి శ్రీ మహాశక్తి దేవాలయానికి ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు.

అమ్మవారి మాలాధారణ కోసం, ఉత్సవాల కోసం తరలివచ్చె అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.

**శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ఏ రోజు ఏ అవతారంలో, ఏ అలంకరణలో దర్శనమివ్వనున్నారంటే ....**

3వ తేదీ, గురువారం
శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారం
4 తేదీ, శుక్రవారం
శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మచారిని) అవతారం –
5 తేదీ, శనివారం
శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారం

6 తేదీ, ఆదివారం
శ్రీ లలితా దేవి దేవి (కూష్మాండ ) అవతారం –
7 తేదీ, సోమవారం మహాచండీ దేవి (స్కంద మాత) అవతారం
8తేదీ మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవి (కాత్యాయని) అవతారం
9తేదీ బుధవారం మూల నక్షత్రం – శ్రీ సరస్వతి దేవి (కాళరాత్రి) అవతారం
10వ తేదీ గురువారం దుర్గాష్టమి శ్రీ దుర్గాదేవి (మహాగౌరీ) అవతారం.
సాయంత్రం 6 గం.లకు అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ పూజలు.
11తేదీ శుక్రవారం మహార్నవమి – శ్రీ మహిషాసురమర్ధిని దేవి (సిద్ధి రాత్రి) అవతారం
12 వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరి దేవి పూజ (విజయదశమి) నవరాత్రుల్లో ప్రతిరోజు అమ్మవారి దర్శనం సర్వ కష్ట నివారణం, మహాపుణ్యదాయకం అయిన ఒదున సమస్త హిందూ బంధువులందరూ నవరాత్రి ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని జగదాంబ మూర్తుల కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

# పద్మశాలీలు చట్టసభల్లో రాణించాలి

**- అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, మాజీ ఎమ్మెల్సీ ఆర్, సత్యనారాయణ - పద్మశాలీ విద్యార్థులకు ప్రతిభ పురస్కారం ప్రధాన ఉత్సవం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పద్మశాలీలు చట్టసభలో రాణించాలని పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్, మాజీ ఎమ్మెల్సీ ఆర్ సత్యనారాయణ, కొత్తపెల్లి మునిసిపల్ చైర్ పర్సన్ రుద్రరాజు అన్నారు. కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు, పద్మశాలి ఉద్యోగులకు పద్మకుల రత్న పురస్కారాలను జిల్లా పోపా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్న నిరుపేద పద్మశాలీలను విద్యార్థులను ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లా పద్మశాలి పోపా సంఘం ఆధ్వర్యంలో ప్రతిఏటా



బహుమతుల ప్రధానోత్సవం ప్రతిభ పురస్కారం అందజేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించి తల్లిదండ్రులు కలలు గన్న ఆశయాల కోసం కృషి చేయాలన్నారు. నేటి యువత సెల్ ఫోన్ వాడకంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని, విద్యార్థులు సెల్ఫోన్ వాడకాన్ని తగ్గించి చదివి పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థుల అవలంబిస్తున్న విధానాలను తరచూ పరిశీలించాలన్నారు. ప్రతి ఏటా పోపా ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలను అందజేయడంతో విద్యార్థుల్లో స్ఫూర్తి నింపుతుందన్నారు. నేడు పద్మశాలి కులవృత్తి కనుమరుగ అయ్యే పరిస్థితి నెలకొందని, కేవలం చదువుపైనే ఆధార పడాల్సిన పరిస్థితి పద్మశాలి కులస్తులకు ఏర్పడిందన్నారు. చదువు ఒక్కటే ఉపాధి కల్పిస్తుందని నమ్మకంతోనే పద్మశాలీలు చదువుపై దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు.

### చట్టసభల్లో పద్మశాలీలు రాణించాలి

పద్మశాలీలు అన్ని రంగాలతో పాటు చట్టసభల్లో రాణించాల్సిన అవసరం ఉందని పలువురు పద్మశాలి సంఘ నాయకులు పేర్కొన్నారు. పోపా జిల్లా అధ్యక్షుడిగా ఉన్న పోలు సత్యనారాయణ




ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బరిలో ఉండాలని సమావేశంలో పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. పద్మశాలి సంఘం తోపాటు అనుబంధ సంఘాలు ఎమ్మెల్సీగా బరిలో ఉంటే పూర్తిస్థాయిలో గెలుపు కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం జిల్లాలోని ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు నగదు తో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోపా ఉపాధ్యక్షుడు గడ్డం శ్రీరాములు ప్రధాన కార్యదర్శి ఎలిగేటి మల్లికార్జున్, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు వెతుకు సత్యం, గౌరవ అధ్యక్షుడు వాసాల రమేష్, పోలీసుల సంక్షేంక సంఘం జిల్లా అధ్యక్షుడు మామిడాల సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వొల్లాల కృష్ణహరి, అడేపు శ్రీనివాస్, దుస మునీందర్ దండే రాజశేఖర్,గాలి సత్యనారాయణ, చంద్రశేఖర్, పోప కార్యవర్గ సభ్యులు, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## యూ ట్యూబ్ ఫెమ్ ఫోక్ సింగర్ మల్లిక్ తేజపై రేప్ కేసు నమోదు

**సూర్య జగిత్యాల**



యూ ట్యూబ్ ఫేం ఫోక్ సింగర్, సాంస్కృతిక సారధి ఉద్యోగి మల్లిక్ తేజపై జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆదివారం రేప్ కేసు నమోదు చేశారు. కొన్ని ఏళ్ళ క్రితం పరిచయమైన ఓ యువతి కి మాయ మాటలు చెప్పి లొంగ తీసుకొని అత్యాచారం చేసినట్లు యువతి ఆరోపిస్తూ పోలీసులను ఆశ్రయించింది. బ్లాక్ మెయిల్ చేస్తూ పలుమార్లు అత్యాచారం చేశాడని ఫిర్యాదు లో యువతి పేర్కొంది. పెళ్లి చేసుకోవాలని తరచూ ఫోన్ చేసి వేధిస్తూన్నాడని యువతి ఆవేదన వ్యక్తం చేసింది. బాధిత యువతితో పాటు యువతి కుటుంబ సభ్యుల పై సింగర్ మల్లిక్ తేజ దుర్భాషలడినట్టు ఫిర్యాదు చేయగా పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.



## మా డబ్బులు మాకు ఇప్పించండి సారు

**- ప్రభుత్వ విప్‌ను కలిసి మొరపెట్టుకున్నా వ్యాపారి స్వాతి బాధితులు**

**సూర్య కోనరావుపేట**

మా డబ్బులు మాకు ఇప్పించాలని మహిళా వ్యాపారి స్వాతి చేతిలో మోసపోయిన బాధితులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కలిసి మొరపెట్టుకున్నారు.కోనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన మహిళా వ్యాపారి స్వాతి గ్రామంలో గత 20 ఏళ్లుగా కిరాణా షాప్ నడిపిస్తూ గ్రామస్తుల వద్ద ఒకరికి తెలియకుండా మరొకరి వద్ద 30 మంది బాధితుల వద్ద సుమారు 80 లక్షల వరకు అప్పులు చేసి ఎవరికి తెలియకుండా పరారైంది. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించి స్టేషన్లో ఫిర్యాదు చేశారు. 15 రోజులు గడుస్తున్నా ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని బాధితులు వాపోయారు. కష్టపడి పైసా పైసా పోగేసిన సొమ్మంతా దోచుకుపోయిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతిని రప్పించి ఆమె వద్ద నుండి సొమ్ము ఇప్పించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫిరోజ్ పాషా వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ నాలుక సత్యం, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేశం,నాయకులు పల్లె రవీందర్ రెడ్డి, నాలుక వేణు, తిక్కల విద్యాసాగర్ మంతెన మల్లేశం, మంతెన నరేష్, పల్లం లింగయ్య, నాలుక ప్రశాంత్ బుట్టి విజయ్, నాలుక నవీన్, నాలుక బాబు గడ్డం రాకేష్, ప్రభాకర్, కుమ్మరి జాన్ నాలుక కిషోర్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన విద్యాశాఖ అధికారులు

**సూర్య మల్యాల**



మల్యాల మండలం తక్కలపల్లి ప్రాథమిక పాఠశాల ను ఇటీవల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సందర్శించి పాఠశాల గదులను మరమ్మతు చేస్తానని హామీ ఇచ్చిన మేరకు 5 లక్షల నిధులుమంజూరు చేశారు ఈ సందర్భంగా ఆదివారం మండల విద్యాధికారి జయ నరసింహ ప్రధానోపాధ్యాయులు లింగాల శంకరయ్య ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాల కరపత్రాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల టౌన్**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను జగిత్యాల స్వర్ణకార సంఘం సభ్యులు ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం కలిశారు. శ్రీ దుర్గా భవాని సేవా సమితి ఆధ్వర్యం లో శ్రీ దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన కరపత్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కత్రోజ్ గిరి, అనిల్ శాస్త్రి, రవి, గోపి, లక్ష్మణ్, రవి, వేణు, రమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

